# ఉరవకొండలో పుంజుకున్న హైమాక్స్ లైట్ల ఏర్పాటు పనులు



హైమాక్స్ లైట్ల ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న వైసీపీ నాయకులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** పట్టణంలో హైమాక్స్ లైట్ల ఏర్పాటు పనులు వేగం పుంజుకున్నాయి. పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం సర్కిల్, బైపాస్ రోడ్డు, కణేకల్లు క్రాస్, గుంతకల్లు రోడ్లలో పంచాయతీ నిధులు 10 లక్షల రూపాయల వ్యయంతో హైమాక్స్ లైట్ల ఏర్పాటుకు నిర్ణయించగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఈనెల 9వ తేదీన భూమిపూజచేసి పనులను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సోమవారం హైమాక్స్ లైట్ల స్తంభాల ఏర్పాటుకు కాంక్రీట్ బెడ్డింగ్ పనులు జరుగగా స్థానిక వైఎస్సార్ విగ్రహం కూడలిలో వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి యం.బసవరాజు, పంచాయతీ వార్డు సభ్యులు పి.నిరంజన్‌గౌడ్, పి.శర్మాస్ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విలేఖరులతో మాట్లాడుతూ మరో పక్షం రోజుల్లో హైమాక్స్ లైట్ల ఏర్పాటు పనులు పూర్తి అవుతాయన్నారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పట్టణాన్ని సుందరీకరణకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నారని త్వరలో పట్టణంలోని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆటో శీనా, రఫీక్, తాజుద్దీన్, శర్మాస్‌వలి, చాకలి చిన్న, శేఖర్, కవిత రియాజ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చితంబరప్పస్వామి రథోత్సవానికి విచ్చేయండి

**-మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణిని ఆహ్వానించిన గ్రామస్థులు**



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి వై.భువనేశ్వరికు ఆహ్వాన పత్రిక అందిస్తున్న గ్రామస్థులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 13 ప్రభాత వార్త :** నియోజకవర్గంలోని కూడేరు మండలం మరుట్ల 3వ కాలనీలో ఈనెల 19వ తేదీన సాయంత్రం జరిగే శ్రీ చితంబరప్పస్వామి రథోత్సవ కార్యక్రమానికి విచ్చేయాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి వై.భువనేశ్వరికు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, గ్రామస్థులు ఆహ్వానించారు. సోమవారం అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో ఈ మేరకు ఆహ్వాన పత్రిక అందించారు. రథోత్సవం సందర్భంగా మరుసటిరోజు రాతిదూలం లాగుడు పోటీలు ఏర్పాటు చేశామని ఆమె వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీమణి వై.భువనేశ్వరి రథోత్సవంలో అన్నదాన కార్యక్రమానికి 20వేల రూపాయలను విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో బండారు ఎర్రిస్వామి, సత్యనారాయణ, రమేష్, శ్రీనివాస్‌నాయుడు, కె.పి.రామాంజినేయులు, ఆర్.రామాంజనేయులు, బాలకృష్ణ, మల్లికార్జున, నరసింహులు, పెన్నోబిలేసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్సపొందుతూ మృతి

**బత్తలపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి ఆదివారం రాత్రి మృతిచెందినట్లు బత్తలపల్లి పోలీసులు తెలిపారు. సోమవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు ధర్మవరం రూరల్ మండలం మల్కాపురం గ్రామానికి చెందిన అంగజాల ఆదెప్ప, అంగజాల జయరాముడు(37)లు అన్నదమ్ములు. ఇరువుర వ్యక్తిగత పనులపై శనివారం ద్విచక్రవాహనంలో అనంతపురం వెళ్లి తిరిగి వస్తున్నారు. ద్విచక్రవాహనం మండలంలోని రాఘవంపల్లి క్రాస్ వద్దకు రాగానే కుక్క అడ్డం వచ్చింది. కుక్కను తప్పించబోయే ప్రయత్నంలో ద్విచక్రవానం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం నడుపుతున్న ఆదెప్పకు స్వల్పగాయాలు కాగా జయరాముడికి తలకు, కాళ్లకు తీవ్రగాయాలైనాయి. గాయపడిన వ్యక్తిని అనంతపురం తరలించి ప్రథమ చికిత్స చేయిచారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని, ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.. మృతుడికి భార్య శివమ్మతో పాటు కుమారుడు, కుమార్తె వున్నట్లు తెలిపారు.

# పట్టపగలు ద్విచక్రవాహనం చోరి



చోరికు గురైన సుజుకీ యాక్సెస్ ద్విచక్రవాహనం (ఫైల్‌ఫోటో)

**ఉరవకొండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** పట్టణంలో మండల కాంప్లెస్ ముందు ప్రధాన రహదారి పక్కన నిలిపి ఉంచిన వడ్ల సలీమ్ (వడ్ల షేక్షావలి) అనే వ్యక్తికి చెందిన సుజుకీ యాక్సెస్ స్కూటర్ (నంబర్ ఏపీ39 ఎఫ్‌యు 8141) చోరీకు గురైంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ సమీపంలోని పండ్ల రసాలు అమ్మే బండివద్ద జూస్ తాగడానికిగాను నిలిపి వుంచగా క్షణాల్లోనే దొంగ స్కూటర్ స్టార్ట్ చేసుకొని తీసుకెళ్లి పోవడం విశేషంగా చెప్పాలి. ద్విచక్రవాహనాన్ని ఒక యువకుడు గుంతకల్లు రోడ్డువైపు నడుపుకొంటూ వెళ్లినట్లు ఆ ప్రాంతంలోని ఒక దుకాణానికి చెందిన సీసీ కెమెరాలో రికార్డు కావడంతో చుట్టు ప్రక్కల గాలించినా ఫలితం లేకపోయింది. స్కూటర్ 2021 మోడల్‌కు చెందినది ప్రస్తుతం ఆ కొత్త ధర 1.2 లక్షల రూపాయల వరకు ఉందని వాహనం యజమాని తెలిపారు. స్కూటర్ చోరీపై పోలీసులకు పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

# పావగడ తాలూకాలోని చెడిపోయిన వాటర్ ప్లాంట్లను మరమ్మత్తులు చేపట్టాలి

**- జెడిఎస్ నాయకుల డిమాండ్**



ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీయర్‌కు వినతిపత్రం అందిస్తున్న జెడిఎస్ నాయకులు

**పావగడ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** పావగడ తాలూకాలో దాదాపు 127 వాటర్ ప్లాంట్లు చెడిపోయాయని వాటిని మరమ్మత్తు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం జెడిఎస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ఎస్ఎస్‌కె. రంగ మందిరం నుంచి జెడ్పి కార్యాలయం వరకు చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి జెడిఎస్ నాయకులు మాట్లాడుతూ.. తాలూకాలో త్రాగునీటిలో ఫ్లోరైడ్ శాంతం అధికంగా ఉండటంతో ప్రజలు అనేక రోగాల భారిన పడుతూన్నరని ఫ్లోరైడ్ రహిత నీటిని అందించేందుకు ప్రభుత్వం వాటర్‌ప్లాంట్లను నిర్మించింది అన్నారు. దాదాపు 127 వాటర్‌ప్లాంట్‌లో చెడిపోతే ఇంత వరకు పట్టించుకోలేదని త్వరలోనే వాటిని మరమ్మత్తు చేసి ప్రజలకు ఫ్లోరైడ్ రహిత తాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్‌కు వినతిపత్రాన్ని అందజేశ్వారు. ఈ కార్యక్రమంలో జెడిఎస్ పార్టీ తాలూకా అధ్యక్షులు బలరామిరెడ్డి, కార్యదృక్షుడు ఈరన్న, గంగాధర్‌నాయుడు, రొప్పం గ్రామ పంచాయితీ మాజీ అధ్యక్షులు రామాంజినేయులు, మను మహేష్, కావలిగే రామాంజినేయుల, బ్రహ్మేంద్రకుమార్, అక్కులప్పనాయుడు, జిప వెంకటేష్, బొమ్మతనహల్లి రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సిపి సోషియల్ మీడియా కన్వీనర్‌గా నారాయణప్ప



సోషియల్ మీడియా కన్వీనర్‌గా ఎన్నికైన నారాయణప్ప

**అగళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మండలంలో వైఎస్ ఆర్‌సిపి సోషియల్ మీడియా కన్వీనర్‌గా నందరాజనవల్లి నారాయణప్పను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ముఖ్య మంత్రి జగన్ ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆదేశాల మేరకు ఎంపిక జరిగినట్లు తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభవృద్ధికి కృషి చేసిన తనను గుర్తించి సోషియల్ మీడియా కన్వీనర్‌గా ఎంపిక చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. మండలంలోని వైకాపా నాయకులు, నన్ను ఎంపిక చేయడానికి సహకరించిన వారందరికీ కృజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా వైఎస్ఆర్‌సిపి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# అదాని అక్రమాల ఆరోపణలపై సంపూర్ణ తనిఖీ నిర్వహించాలి

**- సిపిఐ నేతలు డిమాండ్**



తహశీల్దారుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న సిపిఐ నాయకులు

**పావగడ, ఫిబ్రవరి 13 ప్రభాత వార్త :** కేంద్ర ప్రభుత్వం అండతో పారిశ్రామికవేత్త అదాని అనేక అక్రమాలకు పాల్పడినట్లు వస్తున్న ఆరోపణలపై సంపూర్ణ తనిఖీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పావగడ పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పావగడ పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక పిడబ్ల్యూ, గెస్ట్ హౌస్ నుంచి ప్రారంభై తహశీల్దారు కార్యాలయం వరకు చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి సిపిఐ కార్యదర్శి టిఎస్ రామకృష్ణ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ జనవిరోధి బడ్జెట్ అని విమర్శించారు. దేశంలోని నిరుద్యోగ సమస్య, పేదరిక నిర్మూలన, ధరల నియంత్రణ తదితర సమస్యలను పరిష్కరించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తి విఫలమైందని ఆరోపించారు. విద్య, ఆరోగ్యశాఖ రంగాలను కూడా ప్రైవేట్ పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా తదితర సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దారుకు అందజేశారు.

# వైఎస్ వివేకానంద రెడ్డి హత్య వైఎస్ కుటుంబ సభ్యుల హస్తమే

**- మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



రక్త చరిత్ర పోస్టర్లను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండులమల తిప్పేస్వామి, తేదేపా నాయకులు

**మడకశిర టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం తెలుగు దేశ పార్టీ కార్యాలయం బాలాజీ నగర్‌లో తెలుగుదేపార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సోమవారం తేదేపా కార్యాలయంలో జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని విడుదల చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్దయర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తిలు మాట్లాడుతూ.. కడప మాజీ ఎంపి వివేకానందరెడ్డి చిత్రహింసలు పెట్టి అతి క్రూరంగా గొడ్డలితో నరికి హత్య చేసిన తీరు చాలా బాధాకరమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. వివేకానందరెడ్డి గుండెకు స్టంట్ వేయించుకుని చికిత్స పొందుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వివేకానందరెడ్డిని అతిక్రూరంగా 2019 మార్చి 15న అర్ధరాత్రి ఒకటి మూడు గంటల ప్రాంతంలో అతి కిరాతకంగా హత్య చేశారన్నారు. రక్తపు మడకలతో కొట్టు మిట్టాడుతున్న వైఎస్ వివేకానందరెడ్డిని బెడ్‌రూమ్ నుంచి బాతురూంలోకి పడేశారు. తర్వాత ఈ వివేకానందరెడ్డి తాడేపల్లి ప్యాలెస్ అండలేకుండా ఇన్ని నేరాలు-ఘోరాలు చేయడం సాధ్యమా సిబిఎస్ డాక్టర్ సునీత వీడియో బిట్స్ కుటుంబ సభ్యులు వామూలాలు దస్తగిరి వాంగ్మూలం సర్కొస్టన్షియల్ ఏవిడెన్స్ అన్ని సిబిఐ దగ్గర ఉన్నాయి. మాజీ ఎంపి వైస్ వివేకానందరెడ్డి హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షుడు మనోహర్ మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, కౌన్సిలర్ ఉమా శంకర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జైకుమార్, నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణ మూర్తి, మాజీ సర్పంచు నరసేగౌడ్, వాల్మీకి జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు రవీంద్రారెడ్డి, తిమ్మరాజు, వైజాగ్ రమేష్, బుల్లేట్ శంకర్, అంజి, రమణ, రామాంజినేయులు, బద్రి, ఓం ప్రకాష్, మురళీ, హనుమంతప్ప, చిక్కన్న, గోవిందరాజులు పాల్గొన్నారు.

# కొల్హాపురి మహాలక్ష్మి వేడుకల్లో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

**అగళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో కొల్హాపురి మహాలక్ష్మి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రొళ్లా మండలం రత్నగిరి నుంచి కొల్హాపురి దేవి ఉత్సవ మూర్తులను ఇనగలూరుకు తీసుకొచ్చి పూజలను వేడుకలను నిర్వహించారు. దేవిని పచ్చని అరటి కొబ్బరి ఆకులతో ఏర్పాటు చేసిన పందిరిలో అలంకరించారు. దేవికి వివిధ రకాల పూలతో అలంకరణ చేసి మేళతాళాలతో మహిళలు దీపాలను దేవికి ఏర్పాటు చేశారు. ఈవేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర టిడిపిఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, జడ్పిటిసిఉమేష్ పెద్దఎత్తున తెలుగు దేశం నాయకులు పాల్గొన్నారు.

# సాగులో ఉన్న అసైన్మెంట్ భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయాలి

**రొద్దం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోగిరా రెవిన్యూ పొలంలోని సర్వేనెంబర్: 666,6667,6668,6669, సరే వ్నెంబర్‌లో 500 ఎకరాల ప్రభుత్వ భూమిలో కంబాలపల్లి, శ్యాపురం గ్రామం లక్షలాధి రూపాయలు వెచ్చి గత 12 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నామని పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఏళ్ల గడుస్తున్నా సాగు చేసుకుంటున్న ప్రభుత్వ అసైన్మెంట్ భూమికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన సాగులోనున్న కూలీ రైతులు బి. ఆదినారాయణ, పి. బాలక్రిష్టానాయక్, ఆర్. రామాంజినేయులు, యం. అనిత, జయమ్మ, రజిత, తేజశ్వణి, కిష్టప్ప, నాగరాజు లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కె. వెంకటరాముడు, కె. నారాయణ లతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత ప్రభుత్వం 8వ విడత భూ పంపిణీ కార్యక్రమంలో నాయ్యం చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ అనంతచారికి వినతి పత్రం అందజేశారు.

# గుంటిపల్లి తాండ సర్పంచు పొలంలో 40 స్ప్రింక్లర్ పైపులు ధ్వంసం

**-పోలీసులకు బాధితుల ఫిర్యాదు**



పైపును కట్ చేసిన దృశ్యం

**గోరంట్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మండలంలోని వానవోలు తండా సర్పంచు తన పొలంలో ఏర్పాటు చేసిన స్ప్రింక్లర్ పైపులను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. వానవోలుతాండా గ్రామపంచాయతీ సర్పంచు పార్వతిబాయి భర్త రమణనాయక్ తన నాలుగు ఎకరాల పొలంలో వేరుశనగ పంటను సాగుచేయడానికి దాదాపు 40 స్ప్రింక్లర్ పైపులను ఏర్పాటు చేసి పంట ఎండకుండా నీటి సరఫరా చేస్తున్నారు. అయితే ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పైపులను కొడవలితో ధ్వంసం చేసి పరారయ్యారు. రోజువారి పనిలో భాగంగా నీటిని వేరుశనగ పంటకు మోటర్‌తో అందించడానికి వెళ్లగా స్ప్రింక్లర్ పైపులు ధ్వంసం చేయడం చూసిన బాధితులు గోరంట్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇలాంటి నీచ సంస్కృతికి పాల్పడిన వ్యక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని వారు కోరారు.

# నకిలీ పట్టాలతో నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

**-నకిలీ పట్టాలు సృష్టించిన వారిపై కేసు నమోదు**

**-తహశీల్దార్ రంగనాయకులు**



హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

**గోరంట్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** గోరంట్ల గ్రామ పంచాయతీలో తహశీల్దార్ కార్యాలయం వద్ద గల సర్వేనెంబర్ 271-2 ,4లలో గతంలో కొందరికి ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయడం జరిగిందని అయితే నకిలీ పట్టాలు సృష్టించిన వారిపై కేసులు నమోదు చేయించినట్లు తహశీల్దార్ రంగనాయకులు తెలిపారు. అయితే అదే సర్వేనెంబర్‌లలో కొంత మంది నకిలీ పట్టాలు సృష్టించి హైకోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. విచారణలో నకిలీ పట్టాలుగా తేలడంతో వారిపై గోరంట్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పై తెలిపిన సర్వేనెంబర్లలో నకిలీ పట్టాలు సృష్టించి అక్రమంగా నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేయబడుతుందని తెలిపారు.

# బెస్ట్ ఇన్నోవేషన్ అగ్రికల్చర్ యూనివర్సిటీపై చర్యలు తీసుకోండి

**-ఆంధ్రప్రదేశ్ విద్య మండలి చైర్మన్ ఆర్‌యుఎస్ఎఫ్, ఎన్ఎస్ఎఫ్ వినతి**



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**గోరంట్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలో వున్నటువంటి బెస్ట్ ఇన్నోవేషన్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో అగ్రికల్చర్ నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి మనోహర్ ఒకరోజు ఫీజు ఆలస్యంగా కట్టడం వల్ల పరీక్షలు రాయనివ్వలేదని మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగిందని, ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రరెడ్డికి విజయవాడలో వున్న తమ కార్యాలయంలో ఆర్‌యుఎస్ఎఫ్, ఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ వేలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్న యూనివర్సిటీ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకుని క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆర్‌యుఎస్ఎఫ్, ఎన్ఎస్ఎఫ్ పిక్కిలీ మహేష్, జగన్నాథ్‌రెడ్డిలు డిమాండ్ చేశారు.

# -శివాలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** పట్టణంలోని చారిత్రక శ్రీనగరేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం వ ా ఎ ˘ ం వ ా స ం పురస్కరించుకుని శివునికి ప్రత్యేక పూజలు గావించారు. గత మూడు రోజులుగా ఈ కార్య క్రమాలు కొనసాగుతున్నాయి. కాగా సోమవారం ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున భక్తులకు అన్నదాన కార యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్‌సేవాలాల్ మహరాజ్ ఉత్సవాలు ప్రారంభం



సంత్‌సేవాలాల్ మందిరం, ఆయన విగ్రహం

**గుత్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మండలంలోని చెర్లోపల్లి సమీపంలో వున్న సేవాఘడ్‌లో సోమవారం బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 1738 ఫిబ్రవరి 15న సేవాలాల్ ఇక్కడ జన్మించినట్లు ఆధారాలు వుండడంతో బంజారాల పరిశీలకులు సేవాఘడ్‌ను పవిత్ర స్థలంగా నిర్ధారించారు. 2000 సంవత్సరం నుండి ఇప్పటి వరకు ప్రతి ఏడాది ఉత్సవాల నిర్వహణ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. దాదాపు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సేవాలాల్ మందిరంతో పాటు మాతా జగదాంబ ఆలయాన్ని నిర్మించారు. ఆయన తీర్పు చెప్పే కట్టను, సమీపంలో వున్న కోనేరును అభివృద్ధి చేస్తున్నారు. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలు గావించారు. ఉత్సవాల సందర్భంగా గుత్తి, గుంతకల్లు ఆర్టీసి డిపోల నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా మరుగుదొడ్లు, బాత్‌రూంలు, తాగునీటి సౌకర్యం, అంతరాయంలేని విద్యుత్ సౌకర్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి నరసింగప్ప ఆధ్వర్యంలో సిఐ వెంకటరామిరెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు జగన్నాథరావు, ఉపాధ్యక్షులు కేశవనాయక్, సంయుక్తకార్యదర్శి అశ్వర్థనాయక్, ప్రధాన కార్యదర్శి రవీంద్రనాయక్, రామచంద్రనాయక్, శేఖర్‌నాయక్, సుబ్రమణ్యంనాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్

**-రూ. 14,690 నగదు స్వాధీనం**



పేకాట రాయుళ్లు అరెస్ట్ దృశ్యం

**రొద్దం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మండలంలోని శేషాపురం గ్రామ శివారు ప్రాంతంలో ముళ్ల పొదల్లో పేకాట నిర వ్రహిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్ఐ నాగస్వామి తన సిబ్బందితో సోమవారం దాడులు నిర్వహించి ఐదు మంది ప్యాకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 14,690 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఐదు మంది పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని కమీషనర్‌కు వినతి



కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

**గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** స్థానిక 7వవార్డులో ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఒబిసి మోర్చా ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమీషనర్ బండి శేషన్నకు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆ సంఘం పట్టణాధ్యక్షులు వడ్డె రమేష్ మాట్లాడుతూ రాగిమానుకట్ట వద్ద మురుగునీటి కాలువ నిండి నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో అటు వెళ్లే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అక్కడ కల్వర్టు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మరుగుదొడ్లు లేని వారికి స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. గో వేంకటేశ్వరస్వామి ఆలయం వెనుక వైపు తాగునీటిపైపులైను, మురుగుకాలువులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే బీరప్ప సర్కిల్ నుండి అంకాలమ్మ దేవాలయం ముందు కొనకొండ్ల గేటు వరకు రోడ్డు వెడల్పు చేయాలని వారు పేర్కొన్నారు. ఇంకా కాలనీలో చాలా సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. వినతిపత్రం అందచేసిన వారిలో నాయకులు రవి, బిల్డింగ్ సెల్ జిల్లా అధ్యక్షులు గుర్రం సూర్యనారాయణ, నాయకులు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాలలో ఘనంగా కళాశాల 10వ వార్షికోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**గోరంట్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ భక్తవత్సలం విజయలక్ష్మి అధ్యక్షతన కళాశాల కరస్పాండెంట్ పెద్దరాసు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో సోమవారం కళాశాల 10వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కళాశాల కరస్పాండెంట్ పెద్దరాసు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత విద్యాభ్యాసానికి చేరుకోవడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకుని విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకుని ఉన్నత శిఖరాలను అందుకునే విధంగా ప్రతి ఒక్కరు ఇష్టపడి చదవాలని, తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలను నెరవేర్చే విధంగా మీ కలలను సాకారం చేసుకునే విధంగా పాటుపడాలన్నారు. రాష్ట్ర, దేశ భవిష్యత్తు కొరకు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో అధ్యాపక బృందం లక్ష్మినారాయణ, శంకర్, బాలమోహన్, హరీష్, నందగోపాల్, లక్ష్మీ, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దారు కార్యాలయం ముట్టడి

**- సాగులో ఉన్నాం పట్టాలు ఇవ్వండి - రైతులు**

**పెనుకొండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** సాగులో ఉన్నాము తమకు పట్టాలు మంజూరు చేయాలని సబ్‌కలెక్టర్ మండల రెవెన్యూ కార్యాలు చుట్టూ తిరిగి విసిగిపోయామంటూ సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రైతులు, పెనుకొండ తహశీల్దారు కార్యాలయాన్ని ముట్టడించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గంగాధర్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని గందిపల్లి పొలం 164 సర్వే నెంబర్‌లో పదేళ్లుగా సాగు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం పంపిణీలో తమకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని తహశీల్దారు సబ్ కలెక్టర్లకు పలు మార్లు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ అందించలేదన్నారు. పేదలకు పట్టాలు ఇవ్వాలంటే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధికార పార్టీ నాయకులకు కుర్చీల్లో కూర్చోబెట్టి వన్ బి లు పట్టారు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పేదలకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని వారు కార్యాలయం ముందు కూర్చున్నారు. తహశీల్దారు స్వర్ణలత వారికి నచ్చజెప్పినప్పటికీ ససేమీర వినలేదు. దీంతో సబ్ కలెక్టర్‌తో చర్చించేందుకు తహశీల్దారు వెళ్లడంతో రైతులు నినాదాలు చేస్తూ తహశీల్దారు చాంబర్‌లోకి చొచ్చుకు వచ్చి భైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని రైతులకు నచ్చజెప్పి బయటికి పంపారు. ఉన్నతాధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తహశీల్దారు స్వర్ణలత వారికి హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.

# కర్ణాటక మద్యం, పిడిఎఫ్ బియ్యం పట్టి వేత

**- నలుగురు అరెస్టు.. పది కేసుల మద్యం, 30 బస్తాల చౌక బియ్యం స్వాధీనం**



పట్టుకున్న మద్యాన్ని చూపుతున్న పోలీసులు

**పెనుకొండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** అక్రమ కర్ణాటక మద్యాన్ని, అనంతపురం నుంచి కర్ణాటకకు తరలిస్తున్న చౌకబియ్యాన్ని పెనుకొండ పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై రమేష్ అందించిన వివరాల మేరకు ఇస్లాపురంలో నివాసం ఉంటున్న రబ్బానీ, వెంకటేష్ కర్ణాటక మద్యాన్ని ఇంటిలో నిల్వ ఉంచి అమ్ముతున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. ఇంటిపై దాడి చేసి తనిఖీలు నిర్వహించిన పది బాక్సుల కర్ణాటక మద్యం లభ్యమైందన్నారు. నింధితులిద్దరిని అరెస్టు చేసి, పంచ్ కర్ణాటక మద్యంను స్వాధీనం చేసుకుందామన్నారు. కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. అదే విధంగా శ్రీ కృష్ణదేవరాయల వై.జంక్షన్‌లో మహేంద్ర గూడ్స్ వాహనంలో అనంతపురం నుంచి కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ చౌక బియ్యాన్ని పట్టుకున్నామన్నారు. వాహనంతోపాటు 30 బస్తాల బియ్యాన్ని స్వాఫీనం చేసుకుని సోమందేపల్లికి చెందిన డ్రైవర్ సందీప్, వాహన యజమానిపై శాంతమ్మపై కేసు నమోదు చేశామన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని అభినందించిన సామకోటి ఆదినారాయణ

**బుక్కపట్నం రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

మండల పరిధి లోని జానకంపల్లి గ్రామానికి చెందిన బెల్లం గజలక్ష్మీ శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అనస్తీషియా టెక్నాలజీ, బెంగుళూరు నందు ప్రతిభ కనబరచి ప్రథమ స్థానంలో నిలిచిన విషయం విధితమే. ఈ మేరకు డాబా గంగాధర్ ఏర్పాటు చేసిన అభినంద కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ సోమవారం ఆమె తల్లిదండ్రులైన బెల్లం నాగార్జున, శాంతమ్మ దంపతులను కలుసుకొని అభినందించారు. బుక్కపట్నం మండలానికి చెందిన గజలక్ష్మి పరీక్షల్లో ప్రథమస్థానం సాధించి పలువురికి ఆదర్శంగా నిలస్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కారనక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వై.సుబ్బారెడ్డి, జిల్లా కురుబ సంఘం నాయకులు కేసాని ఆదినారాయణ, బి.శాంతమ్మ, బి.నాగార్జున, బి.నారాయణ స్వామి, బి.గంగాదర్, పి.శ్రీనివాస్ రెడ్డి, బి.నాగేంద్ర, బి.కిష్టప్ప, వై.సురేంద్రనాథ్ రెడ్డి, డి.లక్ష్మినారాయణ, టి.కేశప్ప, బి.నాగప్ప, బి.రాజేంద్ర, గిరక నాగేంద్ర, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం

**శెట్టూరు, పిబ్రవరి 13 ప్రభాతవార్త :** శెట్టూరు పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్ జి.యువరాజ్‌కి సోమవారం ఉదయం సుమారు 8 గంటలకు రాబడిన సమాచారంమేరకు కర్ణాటక రాష్ట్రం, తిప్పరెడ్డిపల్లి నుంచి అక్రమంగా కర్ణాటక మద్యంను పెరుగుపాలెంకు తరలిస్తున్న అదే గ్రామానికి చెందిన రవి(40) సన్/ఆఫ్‌బోరన్న, మంజునాథ్ (35)సన్/ఆఫ్‌బలజ్జప్పను సోమవారం అరెస్టు చేసి వారి వద్ద నుంచి 192 (2-బాక్సెస్) హ్యావడ్స్ చీర్స్ విస్కీ 90 ఎంఎల్ అండ్ 72 (2 బాక్సెస్) హ్యావడ్స్ చీర్స్ విస్కీ 180 ఎంఎల్ టెట్రాపాకెట్లను, ఒకబైక్‌ను స్వాధీనంచేసుకుని రిమాండ్‌కు తరలించడమైంది.

07ATP13_07ATP13.qxd 13-02-2023 PM 11:30 Page 1



## ప్రారంభమైన శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం

పట్టణంలోని పెన్నానది తీరాన ఎలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవార్ల బ్రహ్మోత్సవాలు సోమవారం నుండి వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామివారికి అభిషేకాలు నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదే విధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు కుంకుమార్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీసీతారాములు, నవగ్రహాలకు చంద్రశేఖర్ శర్మ, నందుస్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా మహా గణపతిపూజ, శైవపుణ్యాహవాచనము, అంకురార్పణ తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించారు. ఉత్సవాలు ప్రారంభం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆల యంలో శ్రీపార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోలిశెట్టి ఆంజనేయులు, కమిటీ సభ్యులు రాఘవేంద్రా రెడ్డి, రమేష్, హరిప్రసాద్, భగీరథమ్మ, తదితరులు పాల్గొ న్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

## పప్పుశనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం

-సర్వసభ్య సమావేశంలో వ్యవసాయాధికారి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎఒ ఆంజనేయులు

పెద్దపప్పూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండలంలోని ఆయా గ్రామాల్లో త్వరలో పప్పుశనగ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని మండల వ్యవసాయాధికారి ఆంజనేయులు తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, జెడ్‌పిటిసి రమాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పప్పుశనగ కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటా పప్పుశగన 5335 రూపాయలకు కొనుగోలు చేస్తామన్నారు. ఒక్కొక్క రైతు నుండి నాలుగు నుండి ఆరు క్వింటాళ్ల కొనుగోలు చేస్తామన్నారు. ఈ విషయమై ఆయా గ్రామాల్లో ఆర్‌బికె కేంద్రాల్లో రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందన్నారు. అనంతరం యాంత్రీకరణ క్రాప్ బుకింగ్ అంశాలపై అవగాహన కల్పిస్తూ రైతులు సహకరించాలని కోరారు. అనంతరం ఎంపిడిఒ రామకృష్ణ మాట్లాడుతూ మండలంలోని ముచ్చుకోట, జూటూరు, పెద్దపప్పూరు గ్రామాల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఆర్‌డబ్ల్యుఎస్ ఎఒ మాట్లాడుతూ మండలంలో జలజీవన్ మిషన్ పథకం కింద ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామన్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వైసిపి జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ బాష, ఇఒఆర్‌డి కమలాబాయి, వైద్యాధికారి డాక్టర్ ఉషారాణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దస్తగిరమ్మ, విజయ్‌కుమారి, ఎంఇఒ శ్రీదేవి, హౌసింగ్ ఎఇ పాల్గొన్నారు.

## మే ఐ హెల్ప్ యు ఆధ్వర్యంలో అంత్యక్రియలు

యాడికి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



అంత్యక్రియలు నిర్వహిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

మండల కేంద్రంలోని కోట వీధిలో నివాసం వుంటున్న ఎస్‌వి ధనలక్ష్మి అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందింది. మృతు రాలి భర్త చంద్ర శేఖర్ ఆచారి యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్‌ను సంప్రదించి అంత్యక్రియలకు వారి సహాయ సహకారాలు కోరారు. ఫౌండేషన్ తరుపున చింతా నరసింహ, చందగాని ధ్రువనారాయణ, బండిగించల వేణు, సాయివరపు నాగరాజు, జొన్నల వెంకటేష్, గాంధీజీ స్కూల్ రామమోహన్, మెటికల చెన్నయ్య, పల్లా ఆంజనేయులు, ఆలూరు చంద్రశేఖర్‌రెడ్డిలు అంత్యక్రియల కార్యక్రమం నిర్వహించారు. యాడికిలో గాని పరిసర గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాల కొరకు 9912099782, 8686808333కు సంప్రదించాలన్నారు.

## ఎస్ఐకి వైకాపా నాయకుల సన్మానం

యాడికి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ఎస్‌ఐని సన్మానిస్తున్న వైకాపా నాయకులు

మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో ఇటీవల నూతన ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్‌ఐ గురుప్రసాద్ రెడ్డిని సోమవారం మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, తలారి నాగేష్, రషీద్ ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. శాంతిభద్రతలకు ఎటువంటి ఆటంకం లేకుండా ప్రజల సంరక్షణే తమ జీవిత పరమావధిగా భావించే పోలీసులు నిర్వర్తించే విధులు ఆమోఘమని మాజీ జెడ్‌పిటిసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివయ్య, హనుమంతురెడ్డి, జిలానిబాష, రంగా, తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు ఉచిత వైద్యశిబిరం

యాడికి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



కంటిపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో సోమవారం తాడిపత్రి డివిజన్ జిపిఎంఒ మధుసూదనరాజు కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు కంటివైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు వైద్యసిబ్బంది సహాయ సహకారంతో ఈ కార్య క్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. దాదాపు 46 మందికి పరీక్షలు నిర్వహించగా వీరిలో 15 మందిని ఉచిత కంటి ఆపరేషన్ల కొరకు ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరికి అనంతపురంలో ఈ నెల 27, 28 తేదీల్లో కంటి ఆపరేషన్లు సంచారనేత్ర వైద్యశాలలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## గుడిపాడులో నాటుసారా ఘాటు

తాడిపత్రి,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

యాడికి మండల పరిధిలోని గుడిపాడులో ఇతర రాష్ట్రాల మద్యం విక్రయాలతో పాటు నాటుసారా ఘాటు ఎక్కువగా కనిపిస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు. గుడిపాడు గ్రామ పరిధిలో దాదాపు 7 కేంద్రాలు వెలిశాయని, ఇక్కడ విచ్చల విడిగా నాటుసారా విక్రయాలు సాగుతున్నాయని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. ఈ కేంద్రాల నిర్వాహకుల నుంచి ఓ గ్రామపెద్ద ఒక్కొక్కరి వద్ద రూ.3,500 లు వసూలు చేయడం, ఆ సొమ్ము ఎక్కడికి చేరిందనే విషయం చర్చనీయాంశంగా మారింది. సిమెంటు కర్మాగారం బయటి పరిసరాల్లో కర్నాటక మద్యం విక్రయాలు యథేశ్చగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా పోలీసులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## కాలనీలో సమస్యలు తెలుసుకున్న హర్షవర్ధన్‌రెడ్డి



సమస్యలు తెలుసుకుంటున్న హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పట్టణంలోని పోరాటకాలనీలో సోమవారం యువనాయకులు కేతిరెడ్డి హర్ష వర్ధన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళుతూ ప్రజల సమస్యలు, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్రీజర్‌బాక్స్ వితరణ చేసిన ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త




ఫ్రీజర్‌బాక్స్ అందచేస్తున్న దృశ్యం

పట్టణంలోని అశోక్‌పిల్లర్ వద్ద వున్న ఖబరస్థాన్‌లో ఫయాజ్‌బాష ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రీజర్‌బాక్స్‌ను యాడికి మండలానికి ట్రస్ట్ వ్యవస్థాపకులు ఫయాజ్‌బాష వితరణ చేశారు. మానవ సేవయే మాధవ సేవగా భావించి పేద ప్రజలకు సేవలు అందించడమే మా ధ్యేయమని ఫయాజ్‌బాష పేర్కొన్నారు. అన్ని కులాల వారికి ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో యాడికి మండలానికి ఈ ఫ్రీజర్‌బాక్స్‌ను అందచేయడం జరిగిందన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా పేదలకు, అనారోగ్యంతో వున్న వారికి పౌష్టికాహారంతో పాటు మందులను అందచేయడం జరుగుతోందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ముమ్ముందు చేపడతామన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో మా ట్రస్ట్ సేవలను విస్తరింపచేసి ఆకలితో వున్న వాడికి పట్టెడన్నం పెట్టడమే మా ట్రస్ట్ ముఖ్యలక్ష్యమన్నారు. కుల మతాలకు అతీతంగా అందరికి సేవలు అందించేందుకు ఈ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియచేశారు.

## నాటుసారా తయారీ చట్టవిరుద్ధం : ఎస్ఐ



ప్రజలకు సూచనలు ఇస్తున్న ఎస్‌ఐ గురుప్రసాద్‌రెడ్డి

యాడికి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండలంలోని పుప్పాల, పుప్పాలతాండా, పి.వెంగన్నపల్లి, తూట్రాళ్లపల్లి గ్రామాల్లో సోమవారం ఎస్‌ఐ గురుప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలతో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు, నాటుసారా తయారు చేయడం, విక్రయించడం చేసినా అట్టి వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని ఎస్‌ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్మశానవాటికలు కాపాడండి

పుట్లూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

మండలంలోని పలు గ్రామాల్లో వున్న స్మశానవాటికలు ఆక్రమణకు గురికాకుండా చూడాలని బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ సుమతికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లోని స్మశానవాటి కల్లో కంపచెట్లు తొలగించి వాటిని శుభ్రం చేయించాలన్నారు. అంతేకాకుండా కొన్ని గ్రామాల్లో స్మశానవాటిక స్థలం ఆక్రమణకు గురై శవాలను పూడ్చడానికి స్థలం లేకుండా పోయిందన్నారు. కావునా అధికారులు స్పందించి స్మశానవాటికల హద్దులు గమనించి వాటిని పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కుందు శ్రీనివాసులరెడ్డి, కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, సోషల్‌మీడియా కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి నాగమల్లారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాలంగా మారిన బిల్లురుచెరువు కట్ట



చెరువుకట్టను విశాలంగా తయారు చేసిన దృశ్యం

అమడగూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండల సరిహద్దులో వున్న బిల్లురుచెరువు కట్ట విశాలంగా మారినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఆంధ్ర, కర్నాటక నుండి వచ్చి వెళ్లే వాహనదారులకు బిల్లురుచెరువు కట్ట కింద, పైన ముళ్లకంపల కారణంగా ప్రమాదాలు చోటు చేసుకునేవి. ఇది గమనించిన గ్రామస్తులు నాయకులకు తెలపడంతో అధికారులు వెంటనే బిడబ్ల్యు సంస్థ ఆధ్వర్యంలో పనులు చేపట్టి చెరువు కట్టపైన, కింద రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన ముళ్లకంపలను తొలగింపచేశారు. దీంతో కట్టపై సువిశాలంగా మారడంతో వాహనాలరాకపోకలకు సులువుగా మారింది. దాదాపు వందలాది మంది ఆయకట్టు రైతులు ఈ చెరువుపై ఆధారపడి జీవిస్తున్నారు. చెరువులో నీరు పుష్కలంగా వుండడంతో బోర్లలో నీరు సమృద్ధిగా వుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా చెరువుకట్టపై వెలసిన గంగమ్మదేవత ఆలయంలో ఆంధ్ర, కర్నాటక ప్రాంతాలకు చెందిన వారు ప్రతి ఆదివారం, మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకుంటుంటారని గ్రామస్తులు చెబుతున్నారు.

## గృహ నిర్మాణాలను పరిశీలించిన ఎంపిటిసి

అమడగూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండల కేంద్రం సమీపంలోని జగనన్న కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న గృహ నిర్మాణాలను సోమవారం ఎంపిటిసి పెద్దపయ్య పరిశీలించారు. అనంతరం ఎంపిటిసి మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణాలు చాలా వేగవంతంగా జరుగుతు న్నాయని ఇందులో భాగంగా నాయకులు, అధికారులు వెంటనే స్పందించి బిల్లులు మంజూరు చేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయ కులు గడ్డం నరసింహులు, పుట్టవాండ్ల పల్లి శ్రీరాములు, ఆమడుగు బాలాజీ, చౌడప్ప, పాల్గొన్నారు.



గృహ నిర్మాణాలు పరిశీలిస్తున్న ఎంపిటిసి

## మున్సిపల్ కమిషనర్, సిఐ హామీలతో నిరాహార దీక్ష విరమణ



దీక్షను విరమింప జేస్తున్న సిఐ, కమిషనర్

కదిరి టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

కదిరి పట్టణంలోని బంగారు లక్ష్మణ్, దేవానంద కాలనీల్లో పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా నిరాహార దీక్షను చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం నిరాహార దీక్ష చేస్తున్న బిజెపి నాయకులు, కాలనీ వాసులు వద్దకు మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు పట్టణ సిఐ తమ్మిశెట్టి మధులు అక్కడికి చేరుకుని ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఎన్నికల అనంతరం ఆ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, బిజెపి నాయకులు సాయిదేవానంద్, అశోక్, శ్రీనివాసులు, వెంకటేషులు, తహశీల్దారు నటరాజు రావు దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లి తమ కాలనీకి హద్దులు ఏర్పాటు చేయాలని ఆయనను కోరారు. నిరాహార దీక్ష చేస్తున్న కాలనీ వాసులకు, బిజెపి నాయకులకు సిఐ, కమిషనర్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

## రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ



రాష్ట్రస్థాయిలో పోటీలకు ప్రతిభ కనబర్చిన విద్యార్థినులు

నల్లమాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి 41వ సీనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో నల్లమాడ కేజీబీవీ పాఠశాల విద్యార్థినుల ప్రతిభ కనబరిచారు. ఈ నెల 10 నుంచి 12 వరకు కృష్ణా జిల్లాలో జరిగిన జరిగిన షూటింగ్ బాల్ పోటీల్లో పాఠశాల నుంచి జోష్న, ప్రవల్లిక, నందిని, స్వాతి, సచిన, సుకేషినిలు రాష్ట్ర స్థాయి జట్టులో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చారని పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు. రాష్ట్రస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు సత్యసాయి జిల్లా షూటింగ్ బాల్ ఇంచార్జ్ పూల ప్రసాద్, ప్రిన్సిపాల్ శోభారాణి, పీఈటి స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు భాగ్యమ్మలు సోమవారం అభినందించారు.

## పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయండి

గాండ్లపెంట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న జిల్లా అధికారి

రబీ సీజన్‌లో పంటలు సాగుచేసిన రైతుల నుంచి పంట నమోదు కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాల్సిందిగా జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు పేర్కొన్నారు. మండలంలోని కమతంపల్లి, చామలగొంది గ్రామాల్లో రైతులు సాగుచేసిన వేరుశనగ పంటలను జిల్లా వ్యవసాయ అధికారి సోమవారం పరిశీలించారు. ముందుగా కమతంపల్లి గ్రామంలో రైతు జయరాంరెడ్డి సాగుచేసిన వేరుశనగ పంటను సందర్శించారు. ముఖ్యంగా వేరుశనగ సాగుచేసిన రైతులు సకాలంలో ఈ క్రాప్‌బుకింగ్ చేయించాల్సిందిగా అధికారులు సూచించారు. కావున ఆర్‌బికె సిబ్బంది రైతులకు సకాలంలో పంట నమోదు కార్యక్రమం పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. అనంతరం చామలగొంది గ్రామంలో రైతులు లక్ష్మీనారాయణ, పురుషోత్తం నాయుడు సాగుచేసిన వేరుశగన పంటలను అధికారులు పరిశీలించారు. అనంతరం పంట నమోదు రిజిస్టర్‌ను జిల్లా అధికారి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఓ లక్ష్మీప్రియ, సర ్పంచ్ నాగభూషణ రెడ్డి, ఏఈఓ సింధు, ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 15 లోగా ఈ పంట నమోదు పూర్తి చేయాలి

నంబులపూలకుంట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

మండల పరిధిలోని మేకల చెరువు, ఎదురుదొన, పెడబల్లి, పి.కొత్తపల్లి, ఎన్‌పికుంట గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు పర్యటించి రబీ ఈ పంట నమోదు చేసిన రికార్డ్‌లను సూపర్ చెక్‌లో భాగంగా తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా రైతులు ఈ నెల 15వ తేది లోగా ఈ పంట నమోదు పూర్తి చేసి ఈకేవైసి వేయవలెనని తెలియజేశారు. అలాగే పియం కిసాన్ ఈకెవైసి ఈ నెల 20వ తేది లోగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి, వ్యవసాయ అసిస్టెంట్స్, రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి

నల్లమాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త,

చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడి ఇంటర్ విద్యార్థి అశోక్ (16) మృతిచెందిన సంఘటన నల్లమాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంబాలపర్తి గ్రామ సమీపాన సోమవారం చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పుట్టపర్తి రూరల్ మండలం కంబాలపర్తి గ్రామానికి చెందిన రమణప్ప కుమారుడు అశోక్ హిందూపురంలోని మలుగూరు వద్ద నున్న సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఆరోగ్యం సరిగా లేదంటూ మూడు రోజుల క్రితం ఇంటికొచ్చారు. సోమవారం కళాశాలకు వెళ్లాల్సి ఉండగా ఉదయం బహిర్భూమికి వెళ్లి వస్తానని గ్రామ సమీపంలోకి వెళ్లాడు. అక్కడ చెట్టుకు ఉరి వేసుకొని మృతిచెందాడు. అటుగా వెళ్లిన వారు గుర్తించి కుటుంబ సభ్యలకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పంచనామ నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు జమేదార్ శంకర్‌బాబు తెలిపారు.

## టిడిపి బూత్ కమిటీ సభ్యుల సమావేశం

నల్లచెరువు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



మాట్లాడుతున్న మాజీ ఎంపిపి మాబు సాహెబ్

మండల కేంద్రంలోని గీతామందిరంలో సోమవారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి మాబూసాబ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలులో లేదని, రాజారెడ్డి రాజ్యాంగం అమలువుతున్నదని, ప్రతిపక్ష పార్టీలను నోరు ఎత్తుకుండా చేస్తూ సమస్యలపై ప్రశ్నిస్తే పోలీసులచేత అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. వారి దౌర్జన్యాలను తట్టుకొని పకడ్బందీగా బూత్ కమిటీలు పనిచేయాలని, పనిచేసే వ్యక్తికే సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా మాజీ టిడిపి మండల కన్వీనర్ బషీర్ మాట్లాడుతూ త గ్రామ స్థాయిలో వాలంటీర్ల బెదిరింపులకు, ప్రలోభాలకు భయపడకుండా ధైర్యగా ముందుకు వచ్చి పార్టీని పటిష్టపరచాలని సూచించారు. ప్రతి కార్యకర్త తమకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని, మన నాయకుడు కందికుంట వెంకటప్రసాద్‌ను గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టపరడానికే బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నారని, ప్రతి కార్యకర్త సైనికుడివలే పార్టీ కోసం పనిచేయాలని, అప్పుడే పార్టీకి పూర్వవైభవం వస్తుందని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అబ్జార్వర్ గంగిరెడ్డి, మాజీ కన్వీనర్ దాదెంశివారెడ్డి, మాజీ జెడ్పిటిసి నాగభూషణ నాయుడు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు అంజనప్ప, తలమర్లవాండ్లపల్లి సర్పంచ్ జొన్న హర్షవర్ధన్‌నాయుడు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ అశ్వర్థనాయుడు, జక్కా లక్ష్మీనారాయణ, యువనాయకుడు లక్ష్మీపతినాయుడు, రమేష్‌నాయుడు, మదన్‌మోహన్‌నాయుడు, కిరణ్‌కుమార్‌నాయుడు, దేవలం వేణున, ఆవుల ఈశ్వరప్ప, బడ అంజి, దేరంగుల శ్రీనివాసులు, తిరుపాల్, మాజీ సర్పంచ్‌లు ఎంపిటిసిలు, వివిధ గ్రామాల ప్రజలు, పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## బంగారు గొలుసు, మంగళసూత్రం చోరీ

నల్లచెరువు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



గోవిందమ్మ

ఓ వృద్ధ మహిళ నోటికి తాడు బిగించి మెడలోని మంగళ సూత్రంతోపాటు బంగారు గొలుసు లాక్కెల్ళిన ఘటన మండల నల్లచెరువు పరిధిలోని కమ్మువారిపల్లిలో చోటు చేసుకుంది. బాధితురాలి భర్త గోవింద్‌రెడ్డి వివరాల మేరకు రాత్రి 1 గంటల సమయంలో గోవిందమ్మ మూత్ర విసర్జనకై నిద్రలేచి మూతశాలకు వెళ్ళింది. మూత్ర విసర్జన చేసి తిరిగి వస్తుండగా వెనక నుండి గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి గోవిందమ్మ నోటిని చేతితో నొక్కి పట్టేసి మెడపై బాదేసి కొట్టి మెడలోని మంగళసూత్రంతో పాటు బంగారు గొలుసును లాక్కొని వెళ్ళినట్లు భర్త తెలియజేశాడు. ఈ క్రమంలో భయాందోళనకు గురైన గోవిందమ్మ స్పృహ తప్పి పడిపోవడంతో హుటాహుటిన భర్త గోవిందరెడ్డి ఆమెను లేపి మాట్లాడించే ప్రయత్నం చేయగా ఆమె మాట్లాడే స్థితిలో లేనట్లు తెలిపారు. వెంటనే ఇరుగు పొరుగు వారు గోవిందరెడ్డి సమాచారం అందించగా గ్రామంలోని కొంతమంది యువకులు గ్రామ చుట్టు ప్రక్కల వెతికితే ఎవరూ కూడా ఆచూకి తెలియలేదని పేర్కొన్నారు. ఈ విషయమై ఉదయం 10 గంటల సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు బాధితులు, గ్రామస్తులు సమాచారం అందించారు. ఘటన స్థలానికి కమ్మువారిపల్లి, గ్రామానికి చేరుకొని ఎస్సై వరలక్ష్మి తమ సిబ్బందితో చుట్టు ప్రక్కల ప్రాంతాన్ని పరిశీలించి దుండగులను పట్టుకుంటామని మనోధైర్యంగా ఉండాలని, బాధితురాలకు తెలిపి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

## ఆర్‌డిటి ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

గాండ్లపెంట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ఆర్‌డిటి కార్యాలయంలో సోమవారం విద్యార్థులకు ఏరియా లెవెల్ క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ కృష్ణనాయక్ బహుమతులను అందజేశారు. ఈ పోటీల్లో దినేష్, సతీష్ నాయక్, మౌనిశ్రీ, గాయత్రిలు ప్రథమ స్థానంలో గెలుపొందారు. ఏరియా లెవెల్ గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 23న కదిరి రీజియన్ లెవెల్‌లో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొంటారని ఏటిఎల్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్విజ్ మాస్టర్ వెంకటనాయుడు, సీఓలు లక్ష్మన్న, నారాయణ, నాగమణి, నవీన్, రామాంజినేయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి



కార్మికులతో మాట్లాడుతున్న అధికారులు

తనకల్లు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొక్కంటి క్రాస్, తనకల్లు గ్రామాలలో కార్మికులతో పనులు చేయించుకునన యాజమాన్యం కార్మికులకు వేతనాలు చెల్లించాలంటూ లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారి బహుద్దీన్, ఎస్ఐ రాంభూపాల్‌యాదవ్, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ఇన్సూరెన్స్ తప్పకుండా చేయించాలని వాళ్ళకి ఏదైనా ప్రమాదం జరిగితే వారి భార్య బిడ్డలు అనాథలుగా మారతారని, తప్పనిసరిగా ప్రతి కార్మికులు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, బాల కార్మికులతో పనులు చేయించకూడదని చట్టరీత్యా నేరం అన్నారు. తల్లిదండ్రులు చిన్నపిల్లలకు మంచి చదువులు చదివించి విద్యావంతులు చేయాలని, చిన్నపిల్లలను కార్మిక రంగాలలో దింపరాదని వారన్నారు. కొక్కంటి క్రాస్ అదేవిధంగా ఆపరేషన్ స్వేచ్ఛలో భాగంగా కొక్కంటి క్రాస్‌లో ఇటుక బట్టీలు ఫ్యాక్టరీలలో తనిఖీలు చేయడం జరిగింది.

## జగనాసుర పుస్తకాన్ని విడుదల చేసిన కందికుంట

కదిరి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

స్థానిక కందికుంట నివాసంలో సోమవారం జగనాసుర రక్త చరిత్ర అన్న పుస్తకాన్ని మాజీ ఎమ్మెల్యే, కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ విడుదల చేశారు. ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదివి ప్రస్తుత అధికార పార్టీ అధినేత చేస్తున్న పాలన అర్థం అవుతుందని కందికుంట తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రాజశేఖర్‌బాబు, ముబారక్, నాగేంద్ర, రమణనాయుడులు పాల్గొన్నారు.



జగనాసుర పుస్తకాన్ని విడుదల చేస్తున్న కందికుంట

